
# సీక్రెట్ ఏజెంట్ జ్ఞానదంతం

ముందడి తిలక్

సీక్రెట్ ఏజెంట్ జ్ఞానదంతం గారు ఏదో పనిమీద ఢిల్లీవొచ్చి, పరాంకుశం ఇంట్లో బస చేసి అప్పటికి పదిహేన్రోజుల పైనే అయింది.



ఆ రోజు సాయంత్రం జ్ఞాన దంతంగారు ఇంటికి రాగానే పరాంకుశం ఆయనకో కవరు అందించాడు "మీకు ఈరోజు పోస్టులో వొచ్చింది అంకుల్" అంటూ.

దంతం గారు ఆ కవరు మీద హేండ్ రైటింగ్ చూస్తూనే పరమానందభరితులై కిచకిచా నవ్వేసేరు. వొక్కుదుటున కవర్తో సహా గెంతి గదిలోవున్న మంచం కిందకి దూరేసేరు.

పరాంకుశానికి ఏవీ అర్థం కాలేదు. "మంచం కిందకి దూరేరేవిటి అంకుల్? బైటికి రండి" అన్నాడు కిందకి తొంగిచూస్తూ.

బదులుగా కిచకిచమని నవ్వు వినపడింది. కొద్దిక్షణాల్లో మంచం కింద నుంచి రకరకాల శబ్దాలు రాసాగాయి. "ఛీనాటీ", "కమాన్ డార్లింగ్" అని గుసగుస లాడ్డంతోపాటూ, మంచాన్ని కిందనుంచి ఎడాపెడాతన్నెయ్యసాగారు జ్ఞానదంతం గారు.

అయోమయంలోపడిన పరాంకుశం "అంకుల్! అంకుల్" అని కంగారుగా పిల్చేడు.

బదులుగా "అడ్డంగా ఆ గుడ్డ ముక్క మాత్రం ఎందుకుహనీ" అన్న డైలాగు వినపడింది.

మరిక ఆగలేక జ్ఞానదంతం గారి చెయ్యి పట్టుకుని బర్రున బైటికి లాగేసేడు పరాంకుశం. దంతంగారు ఇంకా వుత్సాహంగా కాళ్ళు, చేతులు గాల్లో కదిలిస్తూనే వున్నారు. వారి చేతుల్లో, కవర్లోంచి తీసినవి, వో డజను కార్డు సైజు కలర్‌ఫోటోలువున్నాయి.

ఆ ఫోటోలు లాక్కుని చూసేడు పరాంకుశం. వెంటనే "నాకు పిచ్చెక్కుతోంది" అని రెండుసార్లు పెద్దగా కేకలుపెట్టి సొల్లు కార్చుకుంటూ కిందపడి మూర్ఛపోయేడు. ఆ ఫోటోల్లో పనసతొనలాంటి వో పిల్లి నగ్నంగా రకరకాల పోజుల్లో నుంచునివున్న బొమ్మలున్నాయి మంచంమీద వొత్తిగిలి పడుకుని "నువ్వెప్పుడొస్తావ్" అని అడుగుతున్నట్టు వొక ఫోటో, బాత్రుమ్‌లో విలాసంగా నుంచుని "నా వొళ్ళు ఎవరు రుద్దుతారు?" అని అడుగుతున్నట్టు మరో ఫోటో - ఇలా వున్నాయి ఆ ఫోటోలన్నీ. వాటి చివర వో నోట్ జత చెయ్యబడి వుంది. "మీరు తిరిగొచ్చేంత వరకూ, దంతం డియర్, ఇలా రకరకాల పోజుల్లో అభిసారికలా మీకోసం వెయిట్చేస్తూంటాను— మీహనీ" అని వుందా నోట్లో!

పరాంకుశం షాక్ నుంచి తేరుకున్నాక, విషయమంతా వివరించి చెప్పేరు దంతం గారు ఆ పిల్ల వో ఫ్రెంచి అమ్మాయి. "డేర్ డెవిల్ విత్ డెడ్లీ ఫిగర్" వోరోజు నడిదార్లో దంతంగార్ని నిలేసి "నీకోసం ఫ్రాన్సునుంచీ వొచ్చేను. ఇంకా ఆలీసం ఏంటి? కమాన్ బెడ్రూం ఎక్కడ దంతం గురూ?" అని వొకటే గొడవ చేసేసింది. దెబ్బకి ఐసయిపోయి పెళ్ళాడేసీరు దంతంగారు.

"మరీ ఫోటోలేంటి!" ఆశ్చర్యంగా అడిగేడు పరాంకుశం.

"విరహం చూపడంలో యూరోపియన్ స్టయిలోయ్. నేను పైవూరు ఎప్పుడెళ్ళినా ఇలాంటి ఫోటోలు పంపిస్తూ వుంటుంది అంటే తొందరగా వొచ్చీమని అర్థమన్నమాట" దంతంగారు విశాలంగా నవ్వేస్తూ మళ్ళీ ఫోటోల్నాసుకుని ముగుసుకోసాగారు.

"ఇదంతా బానేవుందనుకోం డంకుల్" సందేహంగాఅన్నాడు పరాంకుశం "కాపోతే నాదో డౌట్!"

"ఏమిటది?"

"మీరు వూళ్ళో లేనప్పుడు మీ ఆవిడ్ని ఇలాటి ఫొటోలు ఎవడు తీశాడంటారు?"

దంతం గారు పక్కలో బాంబు పడ్డట్టూ అదిరిపడ్డాడు "అవునిదీ పాయింటేరోయ్!" అని మెచ్చుకుని వెంటనే ఫోన్ దగ్గరకి గెంతి తమ ఇంటికి ఎస్. టి. డి. చేశారు.

రెండు క్షణాలు ఫోన్లోమాట్లాడేక దంతం గారి ముఖం నల్లగా మాడిపోయింది. ఫోన్ పెట్టేసి పరాంకుశం వైపు తిరిగి అన్నారు "మా ఆవిడ ఇవాళ పొద్దున్నుంచీ మిస్సింగట. అంతే గాదు నా సీక్రెట్ డాక్యుమెంట్ల పెట్టెలో వాటి బదులు తన బ్రాసరీలు వున్నాయట రెండు"

పరాంకుశం చిటికేశాడు "మరింకే! ఆమె బ్రాసరీలు వుండాల్సిన చోట మీ డాక్యుమెంట్లు వుండివుంటాయి. పదండి వెంటనే డిఫెన్సు మినిస్ట్రీకెళ్ళి రిపోర్టు చేద్దాం. తరవాత్సంగతి వాళ్ళే చూసుకుంటారు" తొందరగా అన్నాడు.

ఇద్దరూ అర్జెంటుగా బైల్దేరెళ్ళి డిఫెన్సు మినిస్ట్రిలో వో పెద్ద అధికారి గార్ని కల్సుకున్నారు.

దంతం గారి గొడవంతా వోపిగ్గా విన్నాక అధికారిగారు వో క్లాసిక్ కొశ్చన్ అడిగేరు "నీతో కాపరంచేసిన పిల్ల గొప్ప అందంగా వుండేదా?"

"డెడ్లీ సార్ డెడ్లీ" దంతం గారు పరవశించిపోతూ చెప్పేరు.

ఆగ్రహోదగ్రుడయ్యేడు అధికారి. బల్లమీద ఫెడీమనీ గుద్ది "ఠసీజ్ టూమచ్" అని కేక పెట్టేడు. అనంతరం తలకాయని టేబుల్‌కేసి ఫెడీఫెడీ కొట్టుకున్నాడు.

బిక్కముఖం వేసుకు చూస్తున్నాడు దంతం.

"నీకు కాపరం చెడానికి బంగారంలాంటి పిల్లనిచ్చారా" కోపంగా నిట్టూర్చాడా అధికారి. "సవాలక్ష డాక్యుమెంట్లు ఇప్పుడుదాకా గవర్నమెంటు ఖర్చుమీద ఫోటోస్టాట్ తీసి ఇచ్చాను. నాకేవో కాస్త విస్కీ పోసి నాల్గు డబ్బులు చేతిలో వేసి సరిపుచ్చుతున్నారా? దిసీజ్ టూమచ్ ఇది చాలా ఘోరం, నమ్మకద్రోహం..."

మేంభరించలేక అక్కడ్నించి విసురుగా బైటికి వచ్చేస్తూ, విరక్తిగాఅనుకున్నాడు పరాంకుశం. "మన ఇంటిలిజెన్సు అంత సమర్థవంతంగానూ, మన బ్యూరోక్రసీ ఇంత నిజాయితీగానూ పన్జేయబట్టి దేశం ఇలా ఉంది" *